# మమతలో మరోకోణం

– అడ్సుమల్లి భూపతిరావు,

"కాఫీ తెమ్మన్నారా మామయ్యా!" అప్పుడే కోర్టునుండి వచ్చి పరధ్యానంగా వంకెకు కోటు తగిలిస్తున్న విశ్వనాథంగార్ని అడిగింది కాంతి.

"మీ అత్తయ్యలేదూ?"– కోరి తెచ్చుకున్న కాఠిన్యతా, హేయమూ వింతరీతిలో ప్రతిధ్వనించగా ప్రశ్నించారు విశ్వనాథంగారు.

"ప్రక్కింటి పిన్నిగారింటికి వెళ్ళింది" క్లుప్తంగా కాంతి సమాధానం.

"సరే తెచ్చిపెట్టు. మొహం కడుక్కోవటానికి నీళ్ళుకూడా తీసుకురా!"

చెంబుతో నీళ్ళు వరండాలో పెట్టి హడావిడిగా లోపలికి వెళ్ళింది కాంతి.

కాళ్ళు కడుక్కొని బల్లముందు కూర్చున్నారు ముఖం తుడుచుకుంటూ. కాంతి టిఫిన్ తెచ్చి బల్లమీద పెట్టింది. ఆయన తినటానికి ఉపక్రమించారు.

"నెయ్యి వడ్డిస్తాను"– గిన్నె చేత్తో పట్టుకొని గబుక్కెత్తి మామగారి ముఖం వేపు చూచింది. ఆయన ముఖం చిట్లించుకున్నారు.

"నే వేసుకుంటాలే, నువ్వెళ్ళు"

కాంతి మాట్లాడలేదు. అక్కడనుండి కదలనూలేదు.

వాళ్ళిద్దరి మధ్య నిశ్శబ్దం కొన్ని క్షణాలపాటు రాజ్యమేలింది

"రామం రాలేదూ?"– విశ్వనాథంగారి ప్రశ్న

"ఇంత క్రితమే ఎక్కడికో వెళ్ళారు"– తలవంచుకనే మెల్లిగా అంది. "సరళ ఉత్తరం వ్రాసింది."

"ఏమని వ్రాసిందేమిటి?"

"వాళ్ళాయనకు ఢిల్లీలో జాబ్ దొరికిందనీ కొద్దిరోజుల్లో వెళ్ళబోతున్నారనీ వ్రాసింది!

తనమాటలు వింటున్నప్పుడు విశ్వనాథంగారి ముఖ చిహ్నాలు మారటం కాంతి గమనించక పోలేదు.

"మరి మీ వంతెప్పుడు?"

మామగారి ఈ ప్రశ్నలో "నువ్వూ నీ భర్త ఈఇల్లు వదిలేటట్లు లేరే" అనే భావం గోచరించింది కాంతికి.

"మాకేం అవసరం మామయ్యా!"– ముభావంగా సమాధానం చెప్పింది.

"అందరికీ ఏదో. మీకూ అదే. అయినా పోయేవాళ్ళను ఉండమంటే ఆగుతారా. ఉన్నవాళ్ళను పొమ్మంటే పోవటానికి?"

ఈసారి కాంతి దెబ్బతింది. కాని

మెల్లగా అంది తేరుకుని– "తల్లితండ్రిని వదిలి పరాయి ఊరువెళ్ళాల్సిన ఖర్మేమిటి పట్టింది మామయ్యా మాకిప్పుడు?"

ఆశ్చర్య పడాల్సినవంతు ఈసారి విశ్వనాథం గారిదయింది. కొత్తకోడలలా సమాధాన మిస్తుందని ఆయన ఊహించ నైనా లేదు. శారద ఆయింట్లో అడుగు పెట్టి అది మూడోనెల.

ఇంతకుముందే కొడుక్కూ తనకు ఉద్యోగం విషయంలో వాదన జరిగిన మాట వాస్తవం. ఇంకో ఊళ్ళో ఏదో ఉద్యోగం ఉందని అప్లయి చేస్తానని తండ్రిని సలహా అడిగాడు రామ్మూర్తి. ఉన్న ఊళ్ళో చేస్తున్న ఉద్యోగాన్ని వదిలిపెట్టి ఎక్కడో తల్లిదండ్రులకు దూరంగా బ్రతకటం తనకిష్టంలేదని ఖచ్చితంగా చెప్పారు విశ్వనాథంగారు. ఈ బాధ్ది కొడుక్కూ వ్యతిహాగా వున్న లేదని, కోడలే మారిపోయిందని అపోహ పడ్డారాయన, కాని యిప్పటి కోడలి వచనాలకు, తనఊహకు అన్వ యం కుదరక పోవటంతో కోడల్ని మెల్లగా ప్రశ్నించారు.

"మరి మీ ఆయన ఈఊరు వదిలి పోవాలంటున్నాడే నీతో ఏమైనా చెప్పాడా?"

"అం, ఆయనో తిక్కమనిషి!" చాలా సులభంగా కొట్టిపారేసింది భర్తని. ఖాళీ పళ్ళెమూ, కప్పు అక్కడి నుండి తీసివేసి మామగారు కూర్చున్న కుర్చీకి ప్రక్కగా మరో కుర్చీని లాక్కుని కూర్చుందిశాంతి. కోడలుతీసుకుంటున్న ఈచనువుకు చిరాకువేసినా, చదువుకున్న పిల్లకదా అని సరిపెట్టుకున్నారు.

"కోడలిగా ప్రవేశించి కూతురుగా మెలగటానికి ఏ స్త్రీకి హక్కు లేదా మావయ్యా?– శాంతి అంది.

శాంతి ఈ ప్రశ్న ఎందుకు వేసిందో ఆయనకు అవగతంకాలేదు. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పగలిగే శక్తి తనకు లేదని ఆయనకు బాగా తెలుసు.

ప్రశ్నకు సమాధానం రాకుండానే కుర్చీలోంచి లేచి లోపలికి వెళ్ళి పోయింది శాంతి.

★ ★ ★

విశ్వనాథం గారిది మధ్య తరగతి కుటుంబం, ఆయనకు యిద్దరే సంతానం రామ్మూర్తి, సరళ. భుక్తికి లోటు లేకుండా పిల్లలిద్దర్నీ పెంచి పెద్ద చేశారు. రామం బి.ఏ. ప్యాసయ్యాడని తెలిసిన రోజున ఆయన ఉప్పొంగి పోయారు తనకు అసరగా తన కొడుకు ఉంటాడని అందుకే ఆ రోజు రామాన్ని అడిగారు.

"ఏమిట్రోయ్ నీ భవిష్యత్తు? ఏం చెయ్యాలనుకుంటున్నావ్ ?"

ఏదైనా ఉద్యోగం చేసుకుంటాను" అని సమాధానం వస్తుందని అనుకున్న విశ్వనాథం గారు "ఇంకా చదవాలని ఉంది" అని పెళసరంగా సమాధానం రావటంతో విస్తుపోయారు,

తన కష్టాలను అర్థం చేసుకోలేని కొడుకుని సమర్థించుకుని ఒక నిర్ణయా నికి వచ్చారు. ఫలితంగా రామంబి.యల్.

పూర్తిచేసి లాయర్‌గా చేరాడు.

ఉన్న ఒక్క కూతురు సరళ పెళ్ళి చేయాలి, ఇది ఆయనకొక సమస్యగా తయారయింది. అదృష్టవశాత్తు ఒక సంబంధం వచ్చింది బ్యాంకులో ఉద్యోగం చేసుకొంటూ స్థిరపడిన ఒక అబ్బాయికి అందమయిన చెల్లెలుకూడా ఉంది. ఎలాగయినాసరే కుండమార్పిళ్ళ పద్ధతి జరిపించాలని నిర్ణయించుకున్నారాయన. ఈ విషయమే కొడుకుతో చెప్పారాయన.

"నా వివాహానికి సరళ వివాహానికి లంకె పెట్టకండి నాన్నా!" మొహం చిట్లించుకొని కుండబ్రద్దలు కొట్టినట్లు చెప్పాడు రామ్మూర్తి.

"ఏట్లాగోయ్! కాస్త తండ్రనన్నవాడి కష్టసుఖాలలో కలగచేసుకోకపోతే. ఈ సంబంధంపోతే రేపు చెల్లెలి పెళ్ళెలా చేస్తావు? గద్దించాడు తండ్రి.

"మహారాజులా! ఎవ్వరూ అట్టేకాలం ఉండిపోరులెండి!" దురుసుగా సమాధానం చెప్పి నిష్క్రమించాడు రామం

రామ్మూర్తికి పెళ్ళంటే ఒక నిర్దిష్టమయిన అభిప్రాయం ఎప్పుడూలేదు. ఏ విషయాన్ని గురించీ దీర్ఘంగా ఆలోచించటం అతనికి అలవాటులేదు. కాని పల్లెటూరి పిలనే చేసుకోవాలనే అభిప్రాయంమాత్రం అతనికుంది. ఈ సంగతే బి.యల్. చదివే రోజులలో రూమ్మేటుతో అన్నాడు.

"పక్కా పల్లెటూరి పిల్లనే చేసుకోవోయ్. ఎందుకంటే పళ్ళెం నిండా అన్నం పెడుతుంది. హేళనగా అన్న రూమ్మేటు రామ్మూర్తి ముఖంలోని ఫిలింగ్స్‌ను చూసి మళ్ళీ మొదలు పెట్టాడు. "అయినా నాకెందుకు భాయ్ నీ యిష్టం వచ్చిన అమ్మాయినే చేసుకో కాని ఒక్కటిమాత్రం గుర్తుపెట్టుకో. అత్తామామల సొమ్ము ఒక ఊటబావి లాంటిదయితే పెళ్ళామనేది ఒక బకెట్ లాంటిది. ఈ బకెట్ ద్వారా మనకు కావాల్సినంత నీరు తోడుకోవచ్చు. బకెట్‌కు చిల్లు పడనంతవరకు మనకేం డోకాలేదు.

రామ్మూర్తి రూమ్మేటు చెప్పిన వాక్యాల్ని గుర్తుపెట్టుకోలేదు అట్టే కాలం.

ఆ తర్వాత ఎట్లాగో సరళ పెళ్ళి అయిందనిపించారు విశ్వనాధం గారు, తన ఊహలకనుగుణంగా ఒక పిల్లను కట్నంలేకపోయినా ఏరికోరి వివాహం చేసుకున్నాడు రామం అవిడే శాంతి.

కూతురి బరువు తీరినా, కొడుకూ, కోడలూ అన్యోన్యంగా ఉంటున్నా ఎందుకో శాంతిని చూచినప్పుడల్లా ఆయన హృదయం కలతబారేది. ఆయన చూపులలో ఆమెపట్ల ద్వేషం, అసహ్యం ప్రజ్వరిల్లేవి. కాని అవి మాటలలో ఆచరించటానికి శాంతి తనపట్ల చూపుతున్న అనురాగం అడ్డుగోడలా నిలిచింది, కోడలు అప్యాయంగా తనతో మాట్లాడాలని చేసే ప్రతి ప్రయత్నమూ తనకు తెలుసు. కాని తెలిసికూడా ఆమె

పట్ల ఎందుకు విముఖతను ప్రదర్శిస్తున్నాడో ఆయనకు అర్థంగాని సమస్య అయింది.

గేలాన్ని కొరికే చేప గేలాన్ని నీళ్ళలోకి లాగుతున్నాననుకొంటుంది. తానే బయటకు వెళతాననే సంగతి దానికి తెలియదు. విశ్వనాథంగారి పరిస్థితికూడా అలాంటిదే అయింది. శాంతిని తాను ద్వేషిస్తున్నానని ఆయన తృప్తి పడ్డ కొద్దీ ఆయన శాంతికి మరింత దగ్గరగా వెళుతున్నానని గ్రహించలేకపోయారు.

★ ★ ★

"యింటి దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది మావయ్యా!"

ఊహాలోకాల్లో ఉన్న మామగారితో అంది శాంతి.

"అందరూ కులాసా?"

"ఆ! కానీ అమ్మకు ఒంట్లో బాగుండలేదుట. ఒకసారి నన్ను చూచి వెళ్ళమని వ్రాసింది."

"చూడాలని లేదూ? వెళ్ళివస్తావా?"

మౌనంగా తలవూపింది శాంతి.

★ ★ ★

"శాంతి రాలేదూ?" యింట్లోకి ప్రవేశిస్తూనే భార్యను ప్రశ్నించారు విశ్వనాథంగారు.

"లేదండీ! యింకా బండి రానట్టుంది"

"బండిదగ్గరకు ఎవరన్నా వెళ్ళారా?"

"ఎవరో ఎందుకూ? రాముడే వెళ్ళాడు"

విశ్వనాథంగారు మొఖం కడుక్కోగానే కాఫీకి రమ్మంది కాంతమ్మ.

"వాళ్ళు వస్తారుగా, రానీవే."

భర్త అట్లా అనడం కాంతమ్మకు ఆశ్చర్యం వేసింది.

తల్లిని చూడటానికి వెళ్ళిన శాంతి ఆరోజే తిరిగి వస్తున్నట్లు టెలిగ్రాం వచ్చింది.

ప్రతిరోజూ కోర్టునుండి వచ్చిన దగ్గరనుండి కోడలి ముఖం వందసార్లన్నా కనిపించేది విశ్వనాథంగారికి. ఆయనకు కాఫీ, పళ్ళు ఫలహారం అన్నీ శాంతి చేతిమీదుగానే జరిగిపోయేయి. మొదట శాంతినెంతగా నిరసించేవాడో తనకు తెలియకుండగానే ఆమెకంతగా అలవాటుపడ్డాడు. హఠాత్తుగా ఆ వేళే కూతుర్ని అత్తవారింటికి పంపినట్లు ఫీలయ్యారాయన.

"శాంతి నా హృదయాన్ని చిత్రంగా మార్చివేసింది"- అనుకున్నారాయన.

స్ప్రింగ్ డోర్ కిర్రుమంది చిరునవ్వు చిందే ముఖంలో శాంతి యింటిలోకి వస్తోంది. తలలోని పువ్వులు కళకళలాడుతూ ఆవిడ సౌభాగ్యాన్ని చాటుతున్నట్లున్నాయ్ కాంతమ్మ కోడల్ని గుచ్చి కౌగిటిలోకి తీసుకొంటుంటే చూస్తూ కూర్చుండిపోయారు విశ్వనాథంగారు.

"బాగున్నారా మామయ్యా!-" కాళ్ళకు నమస్కరిస్తూనే ప్రశ్నించింది. ఆయనకు మాట పెగలలేదు.

ఆయన కళ్ళలో వేయి ఆశీర్వాదుల వెలుగులు కోడల్ని ప్రక్కనున్న కొడుకునీ ముంచెత్తినయ్.

"కాఫీలయిం తర్వాత తీరుబడిగా

# చిగురించిన హృదయాలు

— మైలవరపు సత్యనారాయణ

హిందూ కాలేజీలో హరితకు ఇంగ్లీషు లెక్చరరుగా ఉద్యోగం వచ్చింది. మొదటిరోజు కాలేజీ ఆవరణలో అడుగుపెట్టిన ఆమెకు అక్కడి వాతావరణం చూసేటప్పటికి గుండెల్లో భయం చోటుచేసుకున్నది. కొత్త చోటులో అలవాటు పడేవరకు కొత్తగా వుంటుందని మనసుకు ధైర్యం చెప్పుకుని ముందుకు కదిలింది.

ప్రిన్సిపాల్ ప్రకాశంగారు హరితకు అక్కడ వున్న లెక్చరర్స్ అందరినీ పరిచయం చేశారు. అక్కడ లెక్చరర్స్ ఆమెయందు అభిమానం, ఆత్మీయత కనబరిచారు. వాళ్ళందరూ కలుపుగోలుగా మాట్లాడుతుంటే హరితకు ఎక్కడలేని ధైర్యం వచ్చింది.

ప్రథమంగా బి.ఎ ఫస్టు యియర్ క్లాసుకు వెళ్ళింది. ప్రతి విషయాన్ని సులభంగా అర్థమయ్యేటట్టు చెప్పటంతో ఆమెయందు విద్యార్థులలో గౌరవ భావం స్థిరపడింది. కాలేజీ జీవితం హరితకు ఆనందంగా గడిచిపోతుండేది. రిక్రియేషన్ కొరకు విద్యార్థులచేత నాటికలు వేయించటం డిబేటింగు కాంపిటీషన్స్ యింకా చాలా కార్యక్రమాలు నిర్వహించేది. హరిత ఏ పని ప్రారంభించినా తెలుగు లెక్చరరు వేదాచలం పూర్తి సహకారాన్ని అందజేసేవాడు. త్వరలోనే హరిత అందరి ప్రశంసలకు పాత్రురాలయింది.

హరితకు కాలేజీ జీవితం మూడు నెలలు మూడు క్షణాలలా గడిచిపోయాయి. అంతపెద్ద కాలేజీలో ఆమెకు తెలియని వారంటూ లేరు. కాని ఎవరి

---

మాట్లాడుకోవచ్చుగాని, లోపలికి పదండి" అంటూ వంట యింటిలోకి దారితీసింది కాంతమ్మ. ఆమె వెనకాలే యువదంపతులిరువురూ లోపలకు నడిచారు.

విశ్వనాథంగారికి హఠాత్తుగా కోడలన్న మాటలు జ్ఞప్తికి వచ్చాయి. ఆయన మనస్సులోనే అనుకున్నారు—

"కోడలిగా ప్రవేశించి కూతురుగా మెలగటం ప్రతి స్త్రీ హక్కు కాదు. ధర్మం, విద్యుక్త ధర్మం."

ఆయనకోర మిసాల వెనక ఒక చిరునవ్వు గర్వంగా తొంగి చూచింది. బహుశా ఆయనకు అలాంటి కోడలు దొరికిందేనేమో. ★